క్లుప్తంగా

మెనూ తప్పక పాటించాలి

అమరాపురం: మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు మెనూ తప్పక పాటించాలని ఎంఈఓ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం వలస, హేమావతి జెడ్పీ ఉన్నత పాఠశాలలు, హేమావతి ప్రాథమిక పాఠశాల, కేజీబీవీ, హలుకూరు బీసీ కాలనీ పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న బోజనం మెనూ ప్రకారం వడ్డించాలన్నారు. కొన్ని పాఠశాలలో అమలు కావడం లేదని మరలా తన దృష్టికి వస్తే ఏజెన్సీలను మారుస్తామన్నారు. అనంతరం విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. ఆయా పాఠశాల హెచ్‌ఎంలు ఉన్నారు.

అన్నదాన సత్రం నిర్మాణానికి విరాళాలు

లేపాక్షి: స్థానిక వీరభద్రస్వామి దేవాలయం సమీపంలో దాతల సహకారంతో నిర్మిస్తున్న అన్నదాన సత్రం నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చారు. హిందూపురానికి చెందిన కేవీ చలపతి రూ. 51,116లు, లేపాక్షికి చెందిన హోంగార్డు పురుషోత్తమ రూ.10,116, రాజశేఖర్ రూ.5,000 కమిటీ సభ్యులకు అందజేసారు. అన్నదాన సత్రం నిర్మాణానికి విరాళాలు అందజేసిన దాతలకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

హ్యాండీ క్రాఫ్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా శ్రీరాములు

పరిగి: ఆంధ్రప్రదేశ్ హియరింగ్ హ్యాండీ క్రాఫ్ట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ శ్రీసత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పరిగి మండలానికి చెందిన సీహెచ్ శ్రీరాములు ఎన్నికయ్యారు. ఈమేరకు ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు తనకు జిల్లాలో జరిగిన ఎంపిక ప్రక్రియలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి రామూనాయక్, రాష్ట్ర అధ్యక్షుడు కుమార్, జిల్లా అధ్యక్షుడు గోపీకృష్ణ ప్రకటించారన్నారు.

అక్రమ నిర్మాణాన్ని అడ్డుకున్న అధికారులు

రొద్దం: బీదానిపల్లి లో సర్వే నంబర్ 27–1లో ఉన్న గ్రామ కంఠంలో టీడీపీ సర్పంచ్ మంజునాథ్ అక్రమంగా రేకులషెడ్డు నిర్మిస్తుండగా తహసీల్దార్ అనంతాచారి, ఎంపీడీఓ రాబర్ట్‌విల్సన్, పంచాయతీ కార్యదర్శి మోహన్‌రాజ్ నిలిపివేశారు. సర్పంచ్ తనకు పట్టా ఇచ్చారని సబ్ కలెక్టర్ వద్ద విన్నవించారు. రెవెన్యూ రికార్డుల్లో పరిశీలించేవరకూ ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని ఆదేశించారు.

ఘనంగా ఏడీసీసీ బ్యాంక్ వార్షికోత్సవం

మడకశిర: స్థానిక ఏడీసీసీ బ్యాంక్‌లో శుక్రవారం 105వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బ్యాంక్ డైరెక్టర్ కారుణ్య మాట్లాడుతూ రైతులకు తమ బ్యాంక్ మెరుగైన సేవలందిస్తోందన్నారు. అన్ని రకాల రుణాలను తక్కువ వడ్డీకే ఇస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ జయరామ్‌చౌదరి, మాజీ సర్పంచు కృష్ణమూర్తి, పీఏసీఎస్ చైర్మన్ రామిరెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

ఏడీసీసీబీ సేవలు సద్వినియోగం చేసుకోండి

గుడిబండ: మండల ప్రజలు ఏడీసీసీ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని అమరాపురం సింగిల్‌విండో అధ్యక్షుడు చిక్కన్న, బ్యాంకు మేనేజర్ గోపాల్‌రెడ్డి సూచించారు. ఏడీసీసీ బ్యాంకును స్థాపించి 105 సంవత్సరాలు అయిన సందర్భంగా శుక్రవారం ఖాతాదారులు సమావేశం నిర్వహించారు. అసిస్టెంట్ మేనేజర్ కృష్ణానాయక్, సీఈఓలు రాజన్న, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారుల సమావేశం

హిందూపురం: పట్టణంలోని అనంతపురం జిల్లా కో–ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో శుక్రవారం ఖాతాదారుల సమావేశం నిర్వహించారు. బ్యాంకు స్థాపించి 105 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వేడుకలు చేపట్టారు. పీఏసీఎస్ అధ్యక్షులు రంగనాథ్, జబీవుల్లా, మారుతీరెడ్డి, రమేష్‌రెడ్డిని సత్కరించారు. మేనేజర్ లక్ష్మిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

సర్పంచ్‌పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోండి

మడకశిరరూరల్: ఆర్ అనంతపురం క్రాస్‌లో వాటర్ ప్లాంట్ నుంచి గ్రామంలోకి తాగునీటి పైపు లైన్‌కు కాలువ తీస్తుండగా శుక్రవారం సర్పంచ్ అంజినమ్మపై దాడి చేసిన గాలి మిషన్ నిర్వాహకుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి ఎస్‌ఐ నాగేంద్రను కోరారు. మడకశిర ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సర్పంచ్‌ను పరామర్శించారు. ఘటనపై సర్పంచ్ భర్త శివగంగప్ప పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎంపీపీ కవిత, జెడ్పీటీసీ సరోజమ్మ, మార్కెట్ యార్డు ఉపాధ్యక్షులు బాబిరెడ్డి, జగనన్న సచివాలయ కన్వీనర్ నాగేంద్ర, బీసీ సెల్ అధ్యక్షులు తిమ్మప్ప, నాయకులు జమ్మానిపల్లి మూర్తి, సత్యనారాయణ, శివగంగప్ప, వెంకటేష్, రవికుమార్,హనుమంతు,అంజి, జీహెచ్ హనుమంతు తదితరులు ఉన్నారు.

8న మండల సమావేశం

రొళ్ల: ఎంపీడీఓ కార్యాలయంలో ఈ నెల 8న మండల సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రామరావు తెలిపారు. ఎమ్మెల్యే తిప్పేస్వామి హాజరవుతారన్నారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు పాల్గొనాలని కోరారు.

హామీలు అమలు చేసిన ఘనత జగనన్నదే


మడకశిరరూరల్: సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి


హిందూపురం: నక్కలపల్లిలో ప్రభుత్వ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్


గోరంట్ల: సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ

- ఎమ్మెల్యేలు డాక్టర్ తిప్పేస్వామి, మాలగుండ్ల శంకరనారాయణ ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్

మడకశిరరూరల్: పాదయాత్రలో నాటి ప్రతిపక్ష నేతగా ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి అన్నారు. ఛత్రం గ్రామ సచివాలయం పరిధిలోని సీ రంగాపురంలో శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే అధికారులతో కలిసి ఇంటింటికీ వెళ్లి మూడున్నరేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. లబ్ధిదారులు సీఎం జగనన్న పరిపాలనలో తమకు ఎంతో మేలు జరిగిందని ఎప్పటికీ మరిచిపోమని హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు మరింతగా చేరువ చేసేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ కన్వీనర్లు, గృహసారథులను ఏర్పాటు చేశారని తెలిపారు. వీరు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలుసుకొని వారికి ఇంకా ఏమి అవసరమో తెలుసుకొంటారని తెలిపారు. పేదల కళ్లల్లో సంతోషమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ పాలన చేస్తున్నారన్నారు. రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ నళిని, ఎంపీపీ కవిత, సర్పంచ్ చన్నయ్య, ఎంపీటీసీ హనుమంతరాయప్ప, సింగిల్ విండో అధ్యక్షులు రామిరెడ్డి, వక్కలిగ కార్పొరేషన్ డైరెక్టర్ నాగరాజు, ఎల్‌ఐసీ రాజన్న, తాలుకా బీసీ సెల్ అధ్యక్షులు తిమ్మప్ప, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి మంజునాథ్, నాయకులు రమేష్, రామకృష్ణప్ప, గోపాలప్ప, అశ్వత్థప్ప, వెంకటేష్, చిరంజీవి, శివగంగప్ప,తిప్పన్న,భరత్, ఉద్యోగులు, వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

హిందూపురం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ అన్నారు. శుక్రవారం బేవనహళ్లి పంచాయతీలోని నక్కనపల్లి గ్రామంలో ఎంపీడీఓ నరేంద్ర, సర్పంచ్ ఆనంద్‌తో కలిసి ఎమ్మెల్సీ గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేశారు. పాచనపల్లి, కిరికెర రహదారులపై బ్రిడ్జిలు నిర్మించాలని, తద్వారా గ్రామానికి రాకపోకలు సులభమవుతాయని రైతులు కోరారు. ప్రస్తుతం తాత్కాలిక మరమ్మతులతో బ్రిడ్జిలు ఏర్పాటు చేశామని, మరో ఆరు నెలల్లో శాశ్వత పరిష్కారంగా కొత్త బ్రిడ్జిలు నిర్మింపజేస్తామని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో కులమతాలు, రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు అర్హతే ప్రామాణికంగా సంక్షేమపథకాలు అందజేస్తున్నామన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సంక్షేమ కాంతులు వెలుగుతున్నాయని ప్రతి ఒక్కరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మూడేళ్లలో ప్రతి ఇంటికీ రూ.లక్షల్లో లబ్ధి చేకూర్చిందన్నారు. చంద్రబాబు పాలన అంతా పచ్చి అపద్దాలు, మోసాలతో సాగిందని ఎమ్మెల్సీ విమర్శించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షమం సాధ్యమన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వైఎస్సార్‌సీపీ నాయకులు మలేష్, నారాయణరెడ్డి, సతీష్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, ఇలియాజ్, లక్ష్మీనారాయణ, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

గోరంట్ల: పేదల అభ్యున్నతే ప్రభుత్వం ధ్యేయమని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మందలపల్లి పంచాయతీ పరిధిలోని ఖాజాపురం, మందలపల్లి, జావుకులదిన్న గ్రామల్లో ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. ఆయన గడప గడపకూ వెళ్లి పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్ల ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 2014 ఎన్నికల సమయంలో టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు రాజకీయ లబ్ధి కోసం ఆచరణ సాధ్యం కాని హామీలను ప్రజలకు ఇచ్చి, అధికారంలోకొచ్చిన తర్వాత వాటిని విస్మరించారన్నారు. 2019 వైఎస్సార్‌సీపీ అధికారంలోకొచ్చిన తర్వాత వార్డు, సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి, కులమత, రాజకీయాలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరితపిస్తున్నారన్నారు. తహసీల్దార్ రంగనాయకులు, ఎంపీడీఓ రఘునాథగుప్త, జెడ్పీటీసీ పాలే జయరాంనాయక్, జిల్లా సహకార బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకరరెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ ఫక్రుద్దీన్ సాహెబ్, గోరంట్ల మార్కెట్ యార్డు ఉపాధ్యక్షుడు నూర్‌మహమ్మద్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు డాక్టర్ బాషా, మాజీ జెడ్పీటీసీ సభ్యులు ఆర్.వెంకటరెడ్డి, ఎంపీటీసీ నాగేనాయక్, స్థానిక నాయకులు ముసలిరెడ్డి, సుబ్బారెడ్డి, శంకరరెడ్డి, నరసింహులు, ఎంసీ నరసింహులు, గిరిధర్‌రెడ్డి, గొల్ల కిష్టప్ప, అశ్వర్థప్ప, శ్రీనివాసరెడ్డి, గంగప్ప, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపు శనీశ్వరస్వామి బ్రహ్మ రథోత్సవం


నవగ్రహాది కలశ స్థాపన పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

పావగడ: స్థానిక శనీశ్వరాలయంలో ఆదివారం మధ్యాహ్నం జ్యేష్ఠాదేవి సమేత శనైశ్చరస్వామి బ్రహ్మ రథోత్సవం నిర్వహించనున్నారు. ఈ నెల 14 వరకు శనీశ్వరాలయంలో బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం ఆలయంలో అర్చకులు బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గణపతి పూజ, స్వస్తి వచనం, నవగ్రహాది కలశ స్థాపనం, అంకురార్పణ, సూర్యారాధన పూజలు నిర్వహించారు. శనివారం జ్యేష్ఠాదేవి శనైశ్చరస్వామి కల్యాణోత్సవం, 5న బ్రహ్మ రథోత్సవం, 11న వెండి పల్లకీ ఉత్సవం, 14న ఊయలోత్సవం, శయనోత్సవం నిర్వహిస్తామని ఆలయ సమితి అధ్యక్షుడు కేవీ శ్రీనివాస్ తెలిపారు. బ్రహ్మ రథోత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు.

వైభవంగా ధ్వజ స్తంభ ప్రతిష్ట


ధ్వజ స్తంభం వద్ద పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

హిందూపురం: స్థానిక డీఆర్ కాలనీలోని మారెమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం ధ్వజ స్తంభ ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఉదయం మారెమ్మ అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి, అర్చనలు, పూజలు, కుంకుమార్చనలు చేపట్టారు. అంతకు ముందు ఆలయ ఆవరణలో హోమాలు చేసి పూర్ణాహుతి చేపట్టారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ప్రిన్సిపాల్ మృతి

పావగడ: స్థానిక వేంకటేశ్వర నర్సింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ భారతి(59) గుండెపోటుతో గురువారం రాత్రి మృతి చెందారు. వివరాలు.. పట్టణంలోని శ్రీనివాస్ నగర్ లో నివాసముంటున్న ఆమెకు రాత్రి తీవ్ర గుండె నొప్పి రావడంతో వెంటనే అంబులెన్స్ లో తుమకూరుకు తరలిస్తుండగా మధుగిరి ప్రాంతంలో మృతి చెందారు. అవివాహితురాలైన ఆమె సుమారు 15 ఏళ్లుగా ఆ కళాశాలలో ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తూ మంచి పేరు సంపాదించుకున్నారు. ఆమె మృతి పట్ల స్థానిక స్వామి వివేకానంద విద్యాసంస్థల అధిపతి డా వెంకట్రామయ్య తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే తిమ్మరాయప్ప ఆమె భౌతిక కాయానికి నివాళులర్పించారు. నర్సింగ్ స్కూల్ అధ్యాపకులు, విద్యార్థులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

నేడు గృహసారథులకు శిక్షణ

చిలమత్తూరు: నేడు మండల కేంద్రంలోని రైతుభరోసా కేంద్రంలో గృహసారథులకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ శనివారం ఉదయం 9.30 గంటలకు నిర్వహించబోయే కార్యక్రమానికి ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ హాజరవుతారన్నారు. మండలంలోని గృహసారథులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొనాలని ఆయన కోరారు.

తుమకూరుకు వెళ్లి పింఛన్ అందజేత


పింఛన్ అందిస్తున్న మానస

అమరాపురం: హలుకూరు గ్రామానికి చెందిన చిత్తప్ప అనారోగ్యంతో తుమకూరు ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న వలంటీర్ మానస శుక్రవారం 100 కిలో మీటర్ల దూరంలో ఉన్న తుమకూరు ఆసుపత్రికి సొంత ఖర్చులతో వెళ్లి చిత్తప్పకు పింఛన్ సొమ్ము అందజేసింది.

ఉర్దూ స్టడీ మెటీరియల్ పంపిణీ

హిందూపురం టౌన్: పట్టణంలోని ఆల్‌హిలాల్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉర్దూ టీచర్స్ అసోషియేషన్ కార్యదర్శి పఠాన్‌ఇమ్రాన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉర్దూ స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జామియా మసీద్ ముతువల్లి నూరుల్లా, ప్రధానోపాధ్యాయుడు అక్బర్ షరీఫ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల అభ్యున్నతికి కృషి


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకురాలు చౌళూరు మధుమతిరెడ్డి

హిందూపురం: మైనార్టీల అభ్యున్నతి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఎనలేని కృషిచేస్తోందని వైఎస్సార్‌సీపీ నాయకురాలు చౌళూరు మధుమతిరెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం చౌళూరు గ్రామంలో 'మమేకం' కార్యక్రమంలో భాగంగా మైనార్టీ కుటుంబాలతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మైనారీలకు 4శాతం రిజర్వేషన్ కల్పిస్తే ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మైనార్టీల సంక్షేమానికి పలు పథకాలు ప్రవేశపెట్టారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవడం మన కర్తవ్యమన్నారు. కార్యక్రమంలో మైనార్టీ పెద్దలు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

చౌకబియ్యంలో ఎరువుల కలకలం

పావగడ: తాలూకాలోని వైఎన్ హొసకోట హోబళి యర్రమ్మనహళ్లిలో రేషన్ బియ్యంలో కాంప్లెక్స్ ఎరువు కలిసిన ఉదంతం శుక్రవారం కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే.. గ్రామంలోని చౌక ధాన్యం డిపో లో రేషన్ కార్డు దారులకు శుక్రవారం బియ్యం పంపిణీ చేశారు. అయితే ఇంటికి వెళ్లి బియ్యాన్ని శుభ్రం చేసే సమయంలో బియ్యంలో కాంప్లెక్స్ ఎరువు కలిసినట్లు గమనించిన కుటుంబీకులు ఇరుగు పొరుగు ఇళ్లల్లో బియ్యాన్ని పరిశీలించగా కాంప్లెక్స్ ఎరువు రేణువులు కన్పించడంతో అవాక్కయ్యారు. సమాచారం అందుకున్న తహసీల్దార్ బియ్యం పంపిణీని నిలిపి వేశారు. ఆ వెంటనే ఫుడ్ ఇన్‌స్పెక్టర్ మంజునాథ్, పంపిణీదారుడు రామచంద్రారెడ్డి కలసి ఒక్కో ఇంటి లోని రేషన్ బియ్యాన్ని తనిఖీ చేయగా కాంప్లెక్స్ ఎరువు కలిసిన బియ్యమే దర్శనమిచ్చాయి.అనంతరం బూదిబెట్ట గ్రామంలోని గోడౌన్ లో బియ్యం బస్తాలను తనిఖీ చేయగా అన్ని బస్తాల్లోనూ ఎరువు కలిసిన బియ్యమే ఉన్నాయి. దీంతో ఆగ్రహించిన గ్రామస్తులు సంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందాం


అమరాపురం: మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి


గోరంట్ల: మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

అమరాపురం: మండలంలోని సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు సమష్టిగా పని చేసి మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకుందామని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పేర్కొన్నారు. శుక్రవారం హేమావతి విశ్రాంతి భవనం, ఉదుగూరు ఎమ్మెల్యే వ్యవసాయ క్షేత్రంలో కన్వీనర్లు, గృహ సారథుల సమావేశాన్ని మండల సచివాలయం కన్వీనర్ శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సచివాలయానికి ముగ్గురు కన్వీనర్లు, ఒక్కో వలంటీర్‌కు ఇద్దరు గృహ సారథులను పార్టీ నియమించిందన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీ జెడ్పీటీసీలు కన్వీనర్లు, గృహ సారథులు సంయుక్తంగా పార్టీ బలోపేతానికి కృషి చేద్దామన్నారు. ముఖ్యంగా గృహ సారథులు తమకు కేటాయించిన కుటుంబాల వద్దకు వెళ్లి మూడున్నరేళ్లల్లో ప్రభుత్వం అమలు చేసిన పథకాలను వివరించాలన్నారు. ఈనెల 11 నుంచి ప్రతి ఇంటికీ తిరగాలన్నారు. పార్టీ బలోపేతానికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. సీఎంగా జగనన్న ఉంటేనే పథకాలు కొనసాగుతాయిని, ఈ విషయాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. మండల సచివాలయం కన్వీనర్ల ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ ఈరన్న, జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, సింగిల్‌విండో అధ్యక్షుడు చిక్కన్న, కన్వీనర్లు, గృహసారథులు ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేయాలి

గోరంట్ల: 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ శ్రేణులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎస్‌ఎల్‌వీ ఫంక్షన్ హాల్‌లో నూతనంగా ఏంపిక చేయబడిన గృహ సారథులతో పాటు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, స్థానిక సంస్థల ప్రతినిధులు, పార్టీ ముఖ్యనాయకులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు , పార్టీ ముఖ్య నాయకులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ మేలును ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీలు పాలే జయరాంనాయక్, పార్టీ మండల కన్వీనర్ లక్ష్మీ నరసప్ప,రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ ఫక్రుద్దీన్ సాహెబ్, జిల్లా సహకార బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకరరెడ్డి, గోరంట్ల మార్కెట్ యార్డు ఉపాధ్యక్షుడు నూర్ మహమ్మద్ , జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు డాక్టర్ బాషా ,మండల సచివాలయ కన్వీనర్ల అధ్యక్షుడు రంగారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి సవితమ్మకు లేదు


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పెనుకొండ: అవినీతికి కేరాఫ్ కురుబ కార్పొరేషన్ మాజీ చైర్‌పర్సన్ సవితమ్మ అని, ఆమెకు మాజీ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ, ఆయన సోదరులను విమర్శించే స్థాయి లేదని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నాగలూరు బాబు, నగర పంచాయతీ చైర్మన్ ఉమర్‌ఫారూక్‌ఖాన్, వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే, ఆయన సోదరులను సవితమ్మ విమర్శించిన నేపథ్యంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సవితమ్మ వ్యాఖ్యలను ఖండించారు. కర్ణాటక నుంచి అక్రమంగా డీజిల్, పెట్రోల్ తీసుకొచ్చి ,భారీ ఎత్తున అక్రమార్జనకు పాల్పడిన సవితమ్మ, క్వారీల్లో రూ.కోట్లు అక్రమంగా సంపాదించిందన్నారు. ఇంత పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ, ప్రభుత్వాన్ని మోసగిస్తూ, ఎమ్మెల్యేను ఆయన సోదరులను విమర్శించడం సరికాదన్నారు. ఇటీవల సీబీఐ ఏకంగా సవితమ్మ ఇంట్లో దాడులు చేసి పెద్దఎత్తున సోదాలు చేయడం ఆమెతో పాటు ఆమె భర్త వెంకటేశ్వరరావు చేసిన అక్రమాలు, మోసాలకు నిదర్శనం కాదా? అని నాయకులు ప్రశ్నించారు. లోకేష్ పాదయాత్ర నీరుగారిపోయిందని, ప్రజా స్పందన కరువైందని, వెంటనే పాదయాత్ర ఆపేస్తే కనీసం గౌరవం దక్కుతుందని నాయకులు అన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పాటుపడుతున్న ఎమ్మెల్యేపై విమర్శలు చేసే ముందు సవితమ్మ తన అక్రమాలను గుర్తు తెచ్చుకోవాలన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యేపై విమర్శలు చేయడం మానుకోవాలని నాయకులు హితవుపలికారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ టౌన్ కన్వీనర్ బోయ నరసింహ, సింగిల్‌విండో అధ్యక్షుడు కృష్టారెడ్డి, మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు, కౌన్సిలర్‌లు రఘునాథరెడ్డి, భాస్కర్‌నాయక్, రామాంజినేయులు, కోఆప్షన్ మెంబర్ వెంకటరామిరెడ్డి, శ్యాంనాయక్, రాజ్‌గోపాల్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, మారుతి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సంచార వైద్య రథం ప్రారంభం


వైఎస్సార్ పశు సంచార వైద్యరథాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

గోరంట్ల: స్థానిక పశు వైద్యశాలలో ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ ,శ్రీసత్యసాయి జిల్లా పశుసంవర్ధక శాఖ జేడీ శుభకుమార్‌తో కలసి వైఎస్సార్ సంచార వైద్యరథం శుక్రవారం ప్రారంభించారు. అనంతరం మల్లాపల్లి సమీపంలోని జగనన్న కాలనీలో మసీద్, రామాలయ నిర్మాణాలకు వేర్వేరు సమయాల్లో ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. గోరంట్ల మార్కెట్ యార్డు చైర్మన్, వైస్ చైర్మన్ బూదిలి వేణుగోపాల్‌రెడ్డి, నూర్ మహమ్మద్, జెడ్పీటీసీ పాలే జయరాంనాయక్, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకరరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు డాక్టర్ బాషా, మండల ఉపాధ్యక్షుడు నాగభూషణరెడ్డి, స్థానిక నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు , పశువైద్యాధికారులు పాల్గొన్నారు.

వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా


విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

మడకశిర: వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తామని ఎమ్మెల్యే తిప్పేస్వామి తెలిపారు. అగళి మండలం రామనపల్లిలో శుక్రవారం 33/11 కేవీ నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లో ఓల్టేజీ సమస్య పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకోసం నియోజకవర్గంలో అవసరమైన చోట్ల విద్యుత్ సబ్‌స్టేషన్లు నిర్మిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రైతులకు ఉచిత విద్యుత్ అందించి ఆదుకుంటున్నారని తెలిపారు. రామనపల్లిలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణంతో అగళి మండలంలో విద్యుత్ సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు. విద్యుత్ శాఖ ఎస్‌ఈ సురేంద్ర, డీఈ భూపతి, ఏడీఈ సుబ్రమణ్యప్రసాద్, కన్‌స్ట్రక్షన్స్ ఈఈ మోహనమ్మ,స్థానిక సర్పంచు క్రిష్టప్ప, వైఎస్సార్‌సీపీ నాయకులు చంద్రప్ప, మహేంద్ర, శివన్న తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

గోరంట్ల: బూదిలిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, ఎంపీడీఓ రఘునాథగుప్త ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమం ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుందన్నారు.

రైతులకు అందుబాటులో ఉండాలి

మడకశిరరూరల్: రైతులకు అందుబాటులో ఉండాలని ఏఓ వీరనరేష్ ఆర్బీకే సిబ్బందికి సూచించారు. మండలంలోని ఛత్రం రైతు భరోసా కేంద్రాన్ని శుక్రవారం ఏఓ తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీలో రైతులు బోరు బావుల కింద సాగు చేసిన పంటలను సందర్శించి రైతులకు సూచనలు, సలహాలను అందించాలన్నారు. ఆర్బీకే సేవలపై గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతులకు అందుబాటులో ఉంటూ ఆర్థికాభివృద్ధికి కృషి చేయాలన్నారు.

'నాడు–నేడు' పనులు పూర్తి చేయాలి

పరిగి: ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న నాడు–నేడు పనులు సకాలంలో పూర్తి చేయాలని ఎంఈఓ లక్ష్మీదేవి తెలిపారు. శుక్రవారం ఆమె మండల కేంద్రంలోని ఉర్దూ పాఠశాలతో పాటూ కేజీబీవీలో జరుగుతున్న నాడు – నేడు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధనతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్ద పీట వేసిందన్నారు. రెండో దశలో భాగంగా జరుగుతున్న పాఠశాలల్లో నాడు–నేడు పనులు నాణ్యతలో రాజీ లేకుండా పూర్తి చేయాలన్నారు. మధ్యాహ్నం విద్యార్థులతో కలిసి భోజనం చేసి, నాణ్యతను పరిశీలించారు. ఆయా పాఠశాలల్లో రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్‌ఓ సువర్ణమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం తనిఖీ

సోమందేపల్లి: మండలం కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్ శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలో జరుగుతున్న రీసర్వే, స్పందన కార్యక్రమంలో వస్తున్న అర్జీలను సకాలంలో పరిష్కరించాలని తహసీల్దార్ మురళీకృష్ణకు సూచించారు. గ్రామ సచివాలయాలలో వీఆర్‌ఓలు కచ్చితంగా అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీలకు కేజీబీవీ విద్యార్థినులు

రొద్దం: మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థినులు రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ఎస్‌ఓ నాగరత్నమ్మ, పీడీ రాధ శుక్రవారం తెలిపారు. జనవరి 28, 29న కాకినాడలో నిర్వహించిన అండర్ –17, అండర్–14 విభాగంలో అనూష, శ్రావణి, చందన ప్రతిభ కనబరిచి, రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.

యూనిఫైడ్ సర్వీసు రూల్స్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి

హిందూపురం: మున్సిపల్ యూనిఫైడ్ సర్వీసు రూల్స్‌కు ప్రాధాన్యత ఇస్తూ వాటి సాధనకు కృషిచేయాలని ఏపీ మున్సిపల్ మినిస్ట్రీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణమోహన్ అన్నారు. శుక్రవారం సాయంత్రం మున్సిపల్ యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహులు, జిల్లా అధ్యక్షుడు సిరాల చంద్ర, మినిస్ట్రీరియల్ ఎంప్లాయీస్ అధ్యక్షుడు రామాంజనేయులు, పట్టణ అధ్యక్షుడు జెసిరెడ్డి, సుధాకర్, రాము, షాకీర్ తదితరులు పాల్గొన్నారు.